తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

సోమవారం, సెప్టెంబర్ 15, 2025 | సంపుటి-1 సంచిక-274 పేజీలు- 11

The Largest Readers Local Digital Daily



# లాభాల బాటలో.. ఉద్యాన పంటలు!

## ప్రత్యామ్నాయ పంటల వైపు రైతుల చూపు

- ప్రభుత్వ ప్రోత్సాహకాలు మెండు
- తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభం
- మరింత ప్రోత్సహిస్తే అధిక ఫలితాలు

ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నలకు తరచుగా ఏదో ఒక రూపంలో నష్టం వస్తుంది. పంటలకు సరిపడా వర్షాలు కురవకపోయినా, పంట చేతికొచ్చే సమయంలో అధిక వర్షాలు కురిసిన రైతులు నష్టపోతారు. ఈ పరిస్థితుల్లో ఉద్యానవన శాఖ అధికారులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మల్లెల రైతులను ప్రోత్సహిస్తున్నారు.

CH.మహేష్
(ఝరాసంగం-సిరిన్యూస్ )

3

సిరి ఫోకస్





# తూప్రాన్‌లో కుండపోత వర్షం

- భారీ వర్షంతో జనజీవన స్రవంతి అతలాకుతలం
- నిలిచిపోయిన వాహనాలు
- జలమయమైన రోడ్లు
- నీటమునిగిన తూప్రాన్ గాయత్రి నగర్ కాలనీ
- వాతావరణశాఖ హెచ్చరికలు
- అప్రమత్తమైన మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, అధికారులు, ప్రజలు



## సహాయక చర్యలు ముమ్మరం

- కుండపోత వర్షంలోనూ నీటిని తొలగింపు పనులు
- ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బంది అలర్ట్

2



# సిద్దిపేట అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలి

- వివిధ రాష్ట్రాలకు అభివృద్ధి పాఠాలు నేర్చుకొని.. ప్రగతికి ప్రయోగ శాల గా నిలిచింది సిద్ది పేట
- నాడు విజయ గాధల అభివృద్ధి పేటగా సిద్ది పేట.. నేడు అర్ధంతరాంగ అభివృద్ధి ఆగిన సిద్ది పేట
- మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

11



# 3డీ ప్రింట్ ఫోటోలతో ముప్పే!

- డూప్లికేట్ ఐడెంటిటీ తయారీకి అవకాశం
- లోన్లు తీసుకుని మోసాలు చేయెుచ్చు
- ఫైనాన్షియల్ మోసాలకు ఆస్కారం
- హెచ్చరిస్తున్న సైబర్ అధికారులు

సైబర్ నేరాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న నేరగాళ్లు ఇట్టే అమాయకుల్ని వలలో వేసుకుంటున్నారు. వేలకు వేలు కాజేస్తున్నారు. కొంతకాలంగా సంచలనం సృష్టిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో కూడా స్కామ్స్‌కు తెరతీశారు. టెక్నాలజీ.. వాడుకున్నోళ్లకు వాడుకున్నంత అని ఊరకనే అన్లేదు. కొత్తగా ఏదొచ్చినా దాని వల్ల ఎంత ఉపయోగం ఉందో.. అంతే మొత్తంలో ప్రతికూలతలు కూడా ఉన్నాయి. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్ని రంగాల్లో సంచలనం సృష్టిస్తోంది.

సంగారెడ్డి ప్రతినిధి, సిరి న్యూస్

4





# తూప్రాన్‌లో కుండపోత వర్షం



- భారీ వర్షంతో జనజీవన స్రవంతి అతలాకుతలం
- నిలిచిపోయిన వాహనాలు
- జలమయమైన రోడ్లు
- నీటమునిగిన తూప్రాన్ గాయత్రి నగర్ కాలనీ
- వాతావరణశాఖ హెచ్చరికలు
- అప్రమత్తమైన మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, అధికారులు, ప్రజలు

తూప్రాన్ సెప్టెంబర్ 14 (సిరి న్యూస్) తూప్రాన్ లో క్లౌడ్ బరెస్ట్ తో ఆదివారం రాత్రి కుండపోత వర్షం కురిసింది. భారీ వర్షంతో తూప్రాన్ పట్టణంలో జనజీవనం అతలా కుతలం అయ్యింది. గంటపాటు కురిసిన వర్షం పట్టణాన్ని ముంచెత్తింది. పట్టణములో పూర్తిగా రోడ్లు జలమయమై వాహనాలు నిలిచిపోయాయి. తూప్రాన్ లోని గాయత్రి నగర్ కాలనీ ఇళ్లు పూర్తిగా నీటమునిగినాయి. భారీ వర్షంతో విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడడంతో ప్రజలు ఇబ్బందులకు ఎదుర్కొన్నారు. మున్సిపల్ సిబ్బంది నీటి నిల్వల తొలగింపులో తలమునకలయ్యారు. కింది వాడకట్టులో ఉన్న పోత లింగమయ్య విగ్రహం వర్షపు నీటిలో మునిగింది. డ్రైనేజీలలో నీరు పట్టక రోడ్ల మీదుగా వరద ప్రహవం ప్రవహిస్తుంది. వాతావరణ శాఖ వారు మరికొన్ని రోజుల పాటు వర్షాలు ఇలాగే కురిసే అవకాశం ఉందనే అంచనాలు వ్యక్తప రుస్తున్నారు. భారీ వర్షాల కారణంగా తూప్రాన్ పట్టణ ప్రజలు ఎవరు కూడా అత్యవసరమైతే గానీ బయటకు రాకూడదని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి సూచించారు.



# సహాయక చర్యలు ముమ్మరం

- కుండపోత వర్షంలోనూ నీటిని తొలగింపు పనులు
- ఎప్పటికప్పుడు మున్సిపల్ సిబ్బంది అలర్ట్
- తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి





తుపాన్, సెప్టెంబర్ 14 ( సిరి న్యూస్) ఆదివారం రాత్రి తూప్రాన్ పట్టణంలో భారీగా కురుస్తున్న కొండపోత వర్షపు నీరుతో రోడ్లపై నీరు, వాహనాలు నిలిచిపోవడంతో స్పందించిన తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి స్వయంగా మున్సిపల్ సిబ్బందితో కలిసి వర్షపు నీటిని తొలగించే పనిలోని నిమగ్నమయ్యారు. గంటకు పైగా వర్షం దంచి కొట్టింది. భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా సిబ్బందితో కలిసి సహాయక చర్యలు చేపట్టారు. భారీ వర్షంతో పట్టణ ప్రజలు ఇబ్బందులకు గురుకాకుడని మున్సిపల్ సిబ్బందిని అప్రమత్తం చేసి రంగంలోకి దింపారు. ఇలాంటి కమిషనర్ తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గా పనిచేయడం తూప్రాన్ ప్రజల అదృష్టమని కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి ని పలువులు ప్రముకులు, ప్రజలు కొనియాడుతున్నారు.







సిరి ఫోకస్

# లాభాల బాటలో.. ఉద్యాన పంటలు!

## ప్రత్యామ్నాయ పంటల వైపు రైతుల చూపు

- ప్రభుత్వ ప్రోత్సాహకాలు మెండు
- తక్కువ పెట్టుబడి ఎక్కువ లాభం
- మరింత ప్రోత్సహిస్తే అధిక ఫలితాలు

**ఆరుగాలం కష్టపడి పంటలు పండించే రైతన్నలకు తరచుగా ఏదో ఒక రూపంలో నష్టం వస్తుంది. పంటలకు సరిపడా వర్షాలు కురవకపోయినా, పంట చేతికొచ్చే సమయంలో అధిక వర్షాలు కురిసిన రైతులు నష్టపోతారు. ఈ పరిస్థితుల్లో ఉద్యానవన శాఖ అధికారులు ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు మల్లెల రైతులను ప్రోత్సహిస్తున్నారు.**

CH.మహేష్
(ఝరాసంగం-సిరిన్యూస్ )

సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని వివిధ గ్రామాల రైతులు ఈ కొత్త మార్గాన్ని ఎంచుకుంటున్నారు. బర్దిపూర్, ఏల్గోయ్, కుప్పానగర్, పొట్టిపల్లి, జీర్లపల్లి, చిలేపల్లి, వనంపల్లి, ఝరాసంగం, సంగం (కే), ఏడాకులపల్లి, గుంత మర్పల్లి, బోరేగావ్, అనంతసాగర్, గినియార్ పల్లి, కృష్ణాపూర్, చిల్కేపల్లి, మాచ్నూర్ తదితర గ్రామాల రైతులు ఉద్యానవన పంటల సాగుకు మొగ్గు చూపుతూ లాభాల బాట పడుతున్నారు. వివిధ గ్రామాల రైతులు కూరగాయలు, పండ్లు, పూల తోటలు, సుగంధ ద్రవ్యాలు, ఔషధ పంటలు పండిస్తూ లాభాల బాటలో పయనిస్తున్నారు.

### పూలతోటల సాగు వైపు..

బర్దిపూర్ గ్రామానికి చెందిన కోట ఆశన్న, కుమ్మరి వేణు, మహమ్మద్ షేర్, న్యాలకంటి సుధాకర్, వడ్ల సంగమేశ్వర్లు లిల్లీ, గులాబి, బంతి, పూల తోటలను సాగు చేస్తున్నారు. తక్కువ పెట్టుబడితో 6 నెలల లోపే పంట చేతికొచ్చి మార్కెట్ కు తరలిస్తున్నారు. ప్రతిరోజు రూ.2 వేల నుంచి రూ.3 వేల రూపాయల ఆదాయం వస్తుంది. పువ్వులను సమీపంలోని జహీరాబాద్ మార్కెట్కు లేదా ఎక్కువ మొత్తం పూలు హైదరాబాద్‌కు తరలిస్తున్నారు.

### ఫాం ఆయిల్ సాగు వైపు అడుగులు

కుప్పా నగర్ కు చెందిన బి.చంద్రమ్మ, మల్లికార్జున్ పాటిల్, పండరినాథ్, సంగన్నలతో పాటు ఇతర గ్రామాల్లో సైతం పామాయిల్ సాగు చేస్తున్నారు. ప్రస్తుతం పంట సాగు రెండు సంవత్సరాలు కావొస్తుంది. మరో రెండు సంవత్సరాలు పంట చేతికొచ్చే అవకాశం ఉంది. వీరికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి 90 శాతం సబ్సిడీ కింద మొక్కలను పంపిణీ చేస్తున్నారు. ఏటా ఎకరానికి రూ.4200 చొప్పున 4 సంవత్సరాల వరకు సాగు ప్రోత్సాహకాలు అందజేస్తారు. నాలుగేళ్ల తర్వాత పంట 35 సంవత్సరాల వరకు 10 నుంచి 12 టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉంది. జిల్లా వ్యాప్తంగా 1225 ఎకరాలలో సాగు చేస్తున్నారు.



### కూరగాయల సాగు వైపు రైతుల చూపు

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రైతులు వాణిజ్య పంటలతో పాటు తక్కువ వ్యవధిలో చేతికొచ్చే కూరగాయల పంట సాగు వైపు రైతులు అడుగులు వేస్తున్నారు. బర్దిపూర్ కు చెందిన వడ్ల సంగమేశ్వర్, కుప్ప నగర్ కు చెందిన ముల్ల చాందు, గొల్ల యాదప్ప, రాములు, భీమన్న, గైబు, ఎల్గోయి, ఝరాసంగం, సంగం (కే), గుంత మరిపల్లి, ఈదుల పల్లి, కక్కెర వాడ, బొప్పనపల్లి, నర్సాపూర్, మేదపల్లి తదితర టమాట, బెండ, వంకాయ, చిక్కుడుకాయ, బీర, పాలకూర తదితర కూరగాయలను సాగు చేస్తూ లాభాల బాటలో పయనిస్తున్నారు.



# 3డీ ప్రింట్ ఫోటోలతో ముప్పే!




- డూప్లికేట్ ఐడెంటిటీ తయారీకి అవకాశం
- లోన్లు తీసుకుని మోసాలు చేయొచ్చు
- ఫైనాన్షియల్ మోసాలకు ఆస్కారం
- హెచ్చరిస్తున్న సైబర్ అధికారులు

**సైబర్ నేరాలు కొత్త పుంతలు తొక్కుతున్నాయి. టెక్నాలజీని అందిపుచ్చుకుంటున్న నేరగాళ్లు ఇట్టే అమాయకుల్ని వలలో వేసుకుంటున్నారు. వేలకు వేలు కాజేస్తున్నారు. కొంతకాలంగా సంచలనం సృష్టిస్తున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టెక్నాలజీతో కూడా స్కామ్స్‌కు తెర తీశారు. టెక్నాలజీ.. వాడుకున్నోళ్లకు వాడుకున్నంత అని ఊరకనే అన్లేదు. కొత్తగా ఏదొచ్చినా దాని వల్ల ఎంత ఉపయోగం ఉందో.. అంతే మొత్తంలో ప్రతికూలతలు కూడా ఉన్నాయి. ఇటీవల ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్ని రంగాల్లో సంచలనం సృష్టిస్తోంది.**



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 14 (సిరి న్యూస్):** ప్రస్తుతం ఇంటర్ నెట్ ఏఐ 3డీ ప్రింట్ ట్రెండింగ్ హవా కొనసా గుతున్నది. కొద్దిరోజులుగా ఎవరి మొబైల్ ఫోన్ చూసినా, వాట్సప్ ప్లేటన్ ఓపెన్ చేసినా 3డీ ఇమేజ్ లు కనిపిస్తు న్నాయి. అయితే ఇమేజ్ కోసం ఆప్ లోడ్ చేస్తున్న ఫొటోలు సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కే అవకాశం ఉందని, అప్రమ త్తంగా ఉండాలని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆదికారులు హెచ్చరిస్తున్నారు. 3డీ ట్రెండ్.. స్టూపిడ్ ట్రెండ్ అంటున్నారు. ఈ విషయంలో మహిళలు, పిల్లలు జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్నారు. ఫొటోలను మార్ఫింగ్ చేసే అవకాశాలు, ఫోర్నోగ్రఫీకి కూడా వినియో గించే విధంగా ఉన్నాయని హెచ్చరిస్తున్నారు. రెండు రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా కోటికి పైగా ఫొటోలు పలు ఇంటర్నెట్ ఏఐ యాప్ లో అప్ లోడ్ అయినట్లు గుర్తించారు. సోషల్ మీడియా వేదికలైన ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ వంటి వాటిలో అప్ లోడ్ చేసిన ప్రైవసీ ఆంక్షలు ఉంటుందని ఇంటర్నెట్ ఏఐ యాప్ లో అలా లేకపోవడం ప్రమాదకరమని చెబుతున్నారు. అంతేకాకుండా ఫైనాన్షియల్ మోసాలు కూడా జరిగే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. డూప్లికేట్ ఐడెంటిటీల ద్వారా కార్ లోన్, పర్సనల్ లోన్, మెడికల్ లోన్ తీసుకునే అవకాశాలు కూడా ఉన్నాయని హెచ్చరించారు.

### –సోషల్ మీడియాకు ఒక ఫోన్, ఆన్లైన్ లావాదేవీలకు మరో ఫోన్ వాడితేనే మంచిది

సోషల్ మీడియాలో వచ్చే ప్రకటనల పట ఆప్రమత్తంగా ఉండాలని సైబర్ బ్యూరో అధికారులు సూచిస్తున్నారు. రెండు ఫోన్లు వినియోగించడం మంచిదని సైబర్ నిపుణులు సలహా ఇస్తున్నారు. ఫోన్ కేవలం ఆన్ లైన్ పేమెంట్స్ మాత్రమే వినియోగించుకునే

విదంగా ఉండాలని సూచిస్తున్నారు. మరో ఫోన్ సోషల్ మీడియాకు వాడితే తద్వారా వచ్చే సైబర్ నేరగాళ్ల మెసేజ్తో ఆర్థిక నష్టం ఉండదని సలహా ఇస్తున్నారు. ఇందులో ఏపీకే ఫైల్ ఇన్ స్టాల్ అయినా పెద్దగా నష్టం జరగదని సూచిస్తున్నారు. సైబర్ నేరగాళ్ల బాధితుల్లో మెసేజ్ లతో నష్టపోయినవారే ఎక్కువ సంఖ్యలో ఉండటం గమనార్హం.

### –3డీ ఫోటోల వెనుక సైబర్ నేరగాట్ల కుట్ర

ఫోటోను త్రీడీగా మార్చుకునేందుకు ప్రయత్నించగా రూ.70వేలు మాయం,రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఘటన.పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు.

సోషల్ మీడియాలో నానో బనానా ఫొటో ట్రెండ్ పెద్ద ఎత్తున వైరల్ అవుతుండగా, అదే ట్రెండ్‌ను అనుసరించి తన ఫొటోను త్రీడీగా మార్చుకునేందుకు ప్రయత్నించిన ఓ యువకుడు సైబర్ మోసగాళ్ల చేతిలో మోసపోయాడు. ఈ ఘటన సంబంధించిన బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.. సోషల్ మీడియాలో నానో బనానా ఎడిట్ చేసిన ఫొటోలు చూసి, తానూ కూడా అలాంటి ఫొటో తీసుకోవాలన్న ఉత్సాహంతో, ఫేస్‌బుక్‌లో వచ్చిన ఒక ఇమేజ్ ఎడిటింగ్ యాప్ లింకును క్లిక్ చేసి తన మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకున్నాడు. ఆ యాప్ ద్వారా తన ఫొటోను త్రీడీ ఫార్మాట్‌లోకి మార్చిన కొద్ది సమయంలోనే అతని బ్యాంకు ఖాతా నుండి రూ.70 వేలు మాయమయ్యాయి. దీంతో అతడు షాకయ్యాడు. ఇది సైబర్ నేరగాళ్లు చేసిన పనిగా గుర్తించిన బాధితుడు వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రాథమిక దర్యాప్తులో ఇది సైబర్ నేరగాళ్ల కుతంత్రంగా పోలీసులు గుర్తించారు. ఇలాంటి ఘటనలు రోజురోజుకూ పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ విభాగం హెచ్చరికలు జారీ చేస్తోంది. అనుమానాస్పద లింకులు, గుర్తు తెలియని యాప్స్‌ను డౌన్‌లోడ్ చేయొద్దని, సున్నితమైన సమాచారం ఇతరులతో పంచుకోవద్దని అధికారులు సూచిస్తున్నారు.

### –వాట్సప్ డీపీతో మోసాలు

ఇటీవల ఏపీలోని ఎంపీ ఫొటో వాట్సప్ డీపీ

మార్చి రూ.92లక్షలను 8 విడతలుగా కొట్టేసిన కేసు సైట రాబాద్ కమిషనరేట్ లో నమోదైంది. ఎంపీకి టీ వ్యాపారం ఉంది. వాటికి సబంధించిన డబ్బులు పంపమని కంపెనీ చీఫ్ మేనేజర్ కు మెసేజ్ రావడంతో డబ్బులను విడతల వారీగా చెల్లించాడు. గత ఆగస్టు 22 నుంచి సెప్టెంబర్ 11వ తేదీ వరకు కేటుగాళ్లు మోసాలకు పాల్పడ్డారు. ఏప్రిల్ నెలలో హైదరాబాద్ లోని బటీ కంపెనీ ఎండీ ఫొటోతో వాట్సప్ మేసేజ్ చేసి డబ్బులు ట్రాన్స్ ఫర్ చేయ మని అకౌంటెంట్ కు మెసేజ్ చేశారు. కంపెనీ ఎండీ డీపీ ఫొటో ఉండటంతో సూచించిన అకౌంట్ కు రూ.1.5ల క్షలు ట్రాన్స్ఫర్ చేశాడు. తర్వాత ఎండీకే సమాచారం ఇవ్వ గా తాను ఎలాంటి మెసేజ్ పంపించలేదని చెప్పడంతో మో సపోయినట్లు గ్రహించి సైబర్ క్రైమ్ అధికారులకు ఫిర్యాదు చేశారు.

# రాజీయే రాజమార్గం

- క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకునే అద్భుత అవకాశం లోక్ అదాలత్
- జాతీయ మెగా లోక్అదాలత్ లో మెదక్ జిల్లాలో 2446 కేసుల పరిష్కారం
- జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస రావు



**మెదక్ సెప్టెంబర్ 14 (సిరిన్యూస్) :** క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకొని అద్భుత అవకాశం లోక్ ఆదాలత్ అని జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు అన్నారు. శనివారం నిర్వహించిన జాతీయ మెగా లోక్అదాలత్ లో భాగంగా మెదక్ జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన రాజీ పడదగిన కేసులను సవ్యంగా పరిష్కరించడం జరిగిందన్నారు.ఇందులో భాగంగా రాజీ కుదిరిన కేసులు ఐ.పి.సి & బిఎన్ఎస్ కేసులు - 482 సైబర్ క్రైమ్106 ఈ-పెట్టి 193 డి.డి & ఎంవీ యాక్ట్ 1665 మొత్తం2446 కేసులు రాజీ పడ్డారన్నారు.ఈ కేసుల్లో ఇరు వర్గాలను రాజీ కుదిర్చి సమస్యలను సత్వర పరిష్కారం చేయడం జరిగిందని ముఖ్యంగా,సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన బాధితులకు న్యాయం జరిగిందన్నారు. లోక్అదాలత్ ప్రధాన ఫలితం.106 సైబర్ క్రైమ్ కేసులలో రూ. 24,19,680మొత్తాన్ని తిరిగి సైబర్ బాధితుల ఖాతాల్లో జమ చేయడానికి సంబంధిత బ్యాంక్ నోడల్ అధికారులకు ఆర్డర్ కాపీలు పంపించడం జరిగిందన్నారు.బాధితులకు ఈ సహాయం ఒక పెద్ద ఉపశమనంగా నిలిచిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు, మాట్లాడుతూ-లోక్-అదాలత్ అనేది క్షణికావేశంలో చేసిన తప్పులను సరిదిద్దుకునే అద్భుత వేదిక అని,చిన్న గొడవలు,వివాదాలు కోర్టుల్లో సంవత్సరాల తరబడి నిలవకుండా,ఇరు వర్గాలు రాజీ మార్గం ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడం సమాజానికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు.రాజీ మార్గమే రాజమార్గం అనే భావన ప్రతి ఒక్కరికి ఉండాలన్నారు.జిల్లాలో జరిగిన ఈ లోక్-అదాలత్ లో కృషి చేసిన పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది,సైబర్ క్రైమ్ యూనిట్ ను మరియు సిబ్బందిని ఎస్పీ అభినందించారు. లోక్అదాలత్ వంటి వేదికలు సమాజంలో శాంతి నెలకొల్పడంలో కీలకపాత్ర పోషిస్తాయని, ప్రజలు ఈ అవకాశాలను వినియోగించుకోవాలని తెలిపారు.

## టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలి

- పీఆర్టీయూ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు.ఎల్ మల్లారెడ్డి



**మెదక్ సెప్టెంబర్ 14 (సిరిన్యూస్) :** 2010 కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుండి మినహాయింపు ఇవ్వాలని పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎల్ మల్లారెడ్డి ఆదివారం ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు.ఇటీవల సుప్రీంకోర్టు తీర్పునిస్తూ సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ తప్పనిసరి చేయడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. అదేవిధంగా టెట్ సిలబస్ లో మార్పులు చేయాలని సూచించారు.ఏ సబ్జెక్టు బోధించే ఉపాధ్యాయుడు అదే సబ్జెక్టులో టెట్ పరీక్ష రాసే వీలు ఉండాలన్నారు.అదేవిధంగా అర్హత మార్కులు కులాలవారీగా కాకుండా అందరికీ ఒకే రకంగా ఉండాలని,40% అర్హత మార్కులుగా నిర్ణయించాలని ఆయన ప్రభుత్వన్ని డిమాండ్ చేశారు.

## అదుపు తప్పి టాటాఏస్ వాహనం బోల్తా

- ఆరుగురికి గాయాలు ఒకరి పరిస్థితి విషమం




**చేగుంట సెప్టెంబర్ 14 (సిరి న్యూస్) :** చేగుంట పట్టణ కేంద్రం లో ఆదివారం సాయంత్రం మెదక్ నుంచి హైదరాబాద్ వెళుతున్న టాటా ఏస్ వాహనం, పోలీస్ స్టేషన్ సమీపంలో అదుపు తప్పి బోల్తా పడింది. వాహనంలోని ఆరుగురికి గాయాలు కాగా, లచ్చవ్వ అనే మహిళకు పరిస్థితి విషమంగా ఉంది. పోలీసులు గాయపడిన వారిని 108లో తూప్రాన్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు, చేగుంట. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## రైతులు అధైర్య పడొద్దు

- ప్రతి రైతుకు యూరియా అందిస్తాం
- శివంపేట్ పిఎసిఎస్ చైర్మన్ చింతల వెంకటరాంరెడ్డి



**శివంపేట్ సెప్టెంబర్ 14 (సిరి న్యూస్):** శివంపేట్ ప్రాథమిక సహకార సంఘం లో చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. వెంకట్రాంరెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి రైతుకు యూరియా అందిస్తామని చెప్పారు. మండలంలో 23 వేల ఎకరాలు రైతులు వరి కందులు మొక్క జొన్న పత్తి వేశారు. రైతులు 19500 ఎకరాల వరి వేయడం జరిగింది. పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు 23,300 బస్తాల యూరియా (1048 మెట్రిక్ టన్నులు ) రైతులకుఅందజేశామన్నారు.రైతులు ప్రతి ఎకరాకు ఒక బస్తా యూరియా వాడాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ సీఈవో మధు యాదవ్, ఏవో లావణ్య, తెలంగాణ రైతు రక్షణ సమితి గౌరవ అధ్యక్షులు అక్కమొల్ల మైసయ్య యాదవ్ , పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, బిఆర్ఎస్ శివంపేట అధ్యక్షులు లక్ష్మీ నరసయ్య, కల్లూరి రాజు రైతులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ.. దీవించమ్మ

- నల్ల పోచమ్మను దర్శించుకున్న భక్తులు

**కౌడిపల్లి, సెప్టెంబర్ 14 (సిరి న్యూస్):** మెదక్ జిల్లాలో ప్రసిద్ధిగాంచిన కౌడిపల్లి మండల పరిధిలోని తునికి గ్రామ శివారులో వెలిసిన శ్రీ నల్ల పోచమ్మ ఆలయానికి ఆదివారం వివిధ ప్రాంతాల నుండి భారీగా తరలివచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఉదయం ఆలయంలో ఆలయ పూజారులు శివప్ప, విగ్నేశ్, రాజేష్, అందంగా అలంకరించిన అమ్మవారికి అమృతాభిషేకం కుంకుమార్చన, ప్రత్యేక అలంకరణ , చేసి పూజ కార్యక్రమలు నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. మహిళా భక్తులు అమ్మవారికి ఓడి బియ్యం పోసి నైవేద్యం సమర్పించారు . భక్తులు తమ వద్ద అందంగా అలంకరించిన బోనాలు నెత్తిన పెట్టుకొని డప్పు దరువులతో పోతరాజుల నృత్యాలు శివ సత్తుల పూనకాలతో నల్ల పోచమ్మకు జై అంటూ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి బోనం సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో తమ కోరికలు నెరవేరాలని మహిల భక్తులు ముడుపులు కట్టారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు విందు భోజనాలు చేసి సేద తీరారు . భక్తుల సౌకర్యార్థం ఆలయ ఈవో రంగా రావు, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ,డైరెక్టర్ లు సకల సౌకర్యాలను కల్పించారు. ఈ కార్యక్రమంలో ,జూనియర్ అసిస్టెంట్ వెంకటరెడ్డి ,ఆలయ సిబ్బంది రాజు ,అశోక్ గ్రామ పెద్దలు భారీగా తరలివచ్చిన భక్తులు తదితరులు పాల్గొన్నారు.







# మిలాద్-ఉన్-నబీ శాంతియుత ర్యాలీ



**చేగుంట సెప్టెంబర్ 14 (సిరి న్యూస్):** చేగుంట పట్టణ కేంద్రంలో మిలాద్ కమిటీ ఆధ్వర్యంలో ముస్లిం సోదరులు ఆదివారం మిలాద్‌ఉన్‌నబీ శాంతియుత ర్యాలీ నిర్వహించారు. జామే మస్జిద్ నుండి చేగుంట బస్సు స్టాండ్ , హై స్కూల్ , వివిధ వీధుల నుండి ఆఖ కి అమద్ మర్హబా నినాదాలు పలుకుతూ తిరిగి జామ మస్జిద్ వద్దకు చేరుకుంది.ఈ సందర్భంగా జామే మస్జిద్ మౌలానా మొహమ్మద్ అన్వర్ ఉల్ హాక్ మాట్లాడుతూ మహమ్మద్ ప్రవక్త 1500 ఇయర్స్ జన్మదినని పురస్కరించుకొని ప్రవక్త చెప్పిన ఖురాన్ వ్యాఖ్యలను మతసామరస్యంతో అందరూ అనుసరించాలని పేర్కొన్నారు. ఐదు పూటల నమాజ్ పాటించాలని కోరారు. శాంతియుత వాతావరణంలో ప్రజలు సహనం శాంతి ప్రేమ విధానాలు అనుసరించి భవిష్యత్తు తరాలకు మార్గదర్శకులు కావాలని కోరారు. అనంతరం ర్యాలీ నిర్వాహణ కొరకు సహకరించిన పోలీసులకు , మునిసిపల్ సిబ్బందికి ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ ర్యాలీలో సదర్ షకీల్ , రహీముద్దీన్ , ఇమామ్ అన్వర్ సాబ్ , జలీల్ , ఆరిఫ్ , హనీఫ్ , అలీ,యువకులు , చిన్నారులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.




## మిలాద్ ఉన్ నబీ ర్యాలీ

**శివంపేట సెప్టెంబర్ 14 (సిరి న్యూస్):** శివంపేట మండల కేంద్రమైన మహమ్మద్ ప్రవర్తక జన్మదిన సందర్భంగా శివంపేట గూడూరు గ్రామాల్లోని మహమ్మద్ ప్రవర్తక జన్మదిన సందర్భంగా గూడూరు గ్రామంలో ఉన్న దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అదేవిధంగా మండల కేంద్రమైన శివంపేట లో ఉన్న మసీదులో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి ముస్లిం సోదరులు ఆధ్వర్యంలో భారీగా పచ్చ జెండాలు. ప్రదర్శిస్తూ మహమ్మద్ ప్రవక్తగా జన్మదినం సందర్భంగా శివంపేట మండల కేంద్రమైన చుట్టుపక్క గ్రామంలో ఉన్న ముస్లిం సోదరులు భారీగా ర్యాలీ నిర్వహించారు.. ఈ పర్వదినం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు ఆయా గ్రామాల నుండి వచ్చిన ముస్లిం సోదరులు యువకులు తదితరులు పాల్గొన్నారు.



# రైల్వే బ్రిడ్జి కింద నీటి తిప్పలు..

- మెదక్ ఎంపీకి వినతులు
- మాసాయిపేట అండర్ పాస్ రైల్వే బ్రిడ్జి కింద నీటిని తొలగించాలి
- ఎంపీ రఘునందన్ రావుకు వినతి



**మాసాయిపేట సెప్టెంబర్ 14 (సిరి న్యూస్) :** మాసాయిపేట అండర్ పాస్ రైల్వే బ్రిడ్జి కింద నీటిని తొలగించాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు ని మర్యాదపూర్వకంగా మాసాయిపేట మాజీ సర్పంచ్ చిన్నచౌదరి మధుసూదన్ రెడ్డి, బీజేపీ మండల అధ్యక్షులు నాగేందర్ రెడ్డి ల ఆధ్వర్యంలో కలిశారు. మాసాయిపేట గ్రామానికి నిత్యం ఇతర గ్రామాల ప్రజలు ప్రయాణిస్తుండడంతో రైల్వే అండర్ ప్లస్ బ్రిడ్జి కింద నీరు నెలల తరబడి నిలువ ఉండడంతో ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ రావుకు వినతిపత్రాన్ని అందజేశారు. మాసాయిపేట మండల కేంద్రానికి ప్రతిరోజు పలు గ్రామాల రాకపోకలు చేపట్టే ప్రజల ఇబ్బందులు తొలగించాలని, రైల్వే బ్రిడ్జి కింద వర్షపు నీరు నిల్వ ఉండకుండా తొలగించుటకు కృషి చేయాలని కోరారు. మాసాయిపేట మండల ప్రధాన సమస్య అయిన అండర్ పాస్ బ్రిడ్జ్ లో నీళ్లు తొలగించుటకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు సానుకూలంగా స్పందించి రైల్వే జిఎం తో వెంటనే మాట్లాడారు. ఎంపీ ఫోన్ కు స్పందించిన రైల్వే జీఎం తాము కూడా వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చేపిస్తామని తెలిపారు. అలాగే జాతీయ రహదారి చెట్లతిమ్మయిపల్లి, పోతాన్ పల్లి, నడిమి తాండ గ్రామాలకు వెళ్ళే 44వ జాతీయ రహదారి జంక్షన్ రోడ్డుపై ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం అందజేస్తూ ఎంపీ రఘునందన్ రావును కోరారు. మాసాయిపేట సర్వీస్ రోడ్లు అభివృద్ధి కోసం వారి దృష్టికి తీసుకెళ్ళాము. ఈ విషయంపై ఎంపీ రఘునాధన్ రావు సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యను పరిష్కరించుటకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు పాపన్నగారి శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి నవీన్ యాదవ్, శ్రీకాంత్ గౌడ్, సీనియర్ నాయకులు గుండ్ల రాజు, తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఫలించిన సునీతా రెడ్డి ధర్నా



- స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు
- ఇచ్చిన గడువులోపే
- కౌడిపల్లి సబ్ స్టేషన్ కి 50 ఎంవీఏ పవర్ భూస్టర్
- రైతుల పక్షపాతి బీఆర్ఎస్
- విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేసిన ఎమ్మెల్యే సునీత రెడ్డి, మండల అధ్యక్షుడు సార రామ గౌడ్

**కౌడిపల్లి సెప్టెంబర్ 14 (సిరి న్యూస్)** : కౌడిపల్లి 132 కెవి సబ్ స్టేషన్ నుండి 50 ఎం వి ఏ పవర్ బూస్టర్ ను సదాశివ పేటకు తరలించడంతో కౌడిపల్లి, కొల్చారం, చిలప్ చెడు మూడు మండలాలు తీవ్ర లో ఓల్టేజీ సమస్యతో రైతులు ఇబ్బందులు ఎదురుకోగా అన్న దాతలలకు మద్దతు గా ఈనెల 12 న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సారా రామ గౌడ్ అధ్యక్షతన ధర్నా రాస్తారోకో కౌడిపల్లి మండల కేంద్రంలో జాతీయ ప్రధాన రహదారిపై నిర్వహించారు. ఈ ధర్నాకి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరై వర్షాన్ని సైతం లెక్కచేయకుండా మూడు మండలాల బి ఆర్ ఎస్ నాయకులతో ధర్నా నిర్వహించి విద్యుత్ అధికారులకు మెమోరాండం అందించారు ..వారం రోజుల గడువులో బూస్టర్ ను తిరిగి కౌడిపల్లిలో ఉంచాలని లేనియెడల మహా ధర్నా చేస్తామని హెచ్చరించారు. దీంతో విద్యుత్ అధికారులు ఆదివారం కౌడిపల్లి సబ్ స్టేషన్ లో 50 ఎం వి ఏ పవర్ బూస్టర్ ను తిరిగి .కౌడిపల్లి కి తీసుకువచ్చారు. దీంతో ఎమ్మెల్యే సునీత రెడ్డి మండల పార్టీ అధ్యక్షుడు సారా రామ గౌడ్ విద్యుత్ అధికారులు కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా రామా గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ రైతు పక్షపాతి అని రైతులకు సమస్యలు వస్తే ఎట్టి పరిస్థితుల్లో ఊరుకోమని న్యాయం జరిగే వరకు రైతుల పక్షాన నిలబడతామని అన్నారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ధర్నాలో పాల్గొన్న మూడు మండలాల బీఆర్ఎస్ నాయకులకు కార్యకర్తలకు, రైతులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- దివ్యాంగుల మండల అధ్యక్షుడు గోపాల్



**శంకరంపేట సెప్టెంబర్ 14 (సిరి న్యూస్)** :మండల కేంద్రంలో దివ్యాంగుల ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు ఆదివారం మండల సముదాయం ముందు నిర్వహించారు. దివ్యాంగుల సమస్యలు పట్ల, చేసిన కృషిని చర్చించి, ప్రత్యేక కార్యాచరణ కమిటీ ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించారు. నూతన దివ్యాంగుల సంఘం మండల అధ్యక్షుడిగా రెడ్డి గోపాల్ నియమాపకమయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు మురళీ మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి మెదక్ జిల్లా అధ్యక్షులు బాచుపల్లి పాండు, హాజరై మాట్లాడుతూ, దివ్యాంగులకు ఇందిరమ్మ ఇళ్లలో ఐదు శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే దివ్యాంగుల పెన్షన్, వృద్ధుల, వితంతుల, చేనేత, బీడీ, ఒంటరి, కార్మికుల పెన్షన్లను వెంటనే పెంచాలని వారు డిమాండ్ చేశారు. తహసీల్దార్ కార్యాలయంను ముట్టడిస్తామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగులు సత్యానారాయణ గౌడ్, రమేష్,దత్తు,తుమ్మ శంకర్, స్వరూప, విట్టల్ ,చిప్పకృష్ణ, రమేష్, నర్సింలు, గోపిక, యాదవ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మాసాయి పేటలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం



**మాసాయి పేట సెప్టెంబర్ 14 (సిరి న్యూస్)** : మెదక్ జిల్లా తూప్రాన్ డివిజన్ పరిధిలోని మాసాయిపేట్ గ్రామంలో గ్రీన్ హౌస్ పార్క్ లో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని రాష్ట్ర అధ్యక్షులు పుటం పురుషోత్తం రావు, పెద్ది పెంటయ్య, కల్లూరి హనుమంతరావు అపెక్స్ కమిటీ కన్వీనర్ మీసాల చంద్రయ్య రాష్ట్ర కార్యవర్గం భవిష్యత్తు కార్యాచరణ ఏ విధంగా ఉండాలో సమాలోచించారు. అలాగే సభ్యత్వం ప్రతి ఒక్కరు 100 రూపాయల సభ్యత్వం చెల్లించాలని 33 జిల్లాలలో అమలు చేయాలని ఇప్పటివరకు 18 జిల్లాలలో సభ్యత్వం కావడం జరిగిందని, అలాగే మిగతా జిల్లాల్లో సభ్యత్వ కార్యక్రమాన్ని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు త్వరలోనే పూర్తి చేయాలని రాష్ట్ర అధ్యక్షులు సూచించారు. మున్నూరు కాపులందరూ సామాజికంగా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి ఐకమత్యంగా ఉండి కృషి చేయాలని విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో రాణించాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో సంఘం నాయకులు సత్తా చాటాలని సూచించారు. కామారెడ్డి జిల్లా తరపున జిల్లా గౌరవ అధ్యక్షులు మామిండ్ల అంజయ్య, రాష్ట్ర కార్యదర్శి నీలం నరసింహులు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ అయినటువంటి మామిళ్ల లింగం, కాసర్ల రవీందర్ అలాగే రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పంచాయతీ కార్యదర్శిని అరెస్టు చేయాలి



**మాసాయిపేట సెప్టెంబర్ 14 (సిరి న్యూస్):**

మెదక్ జిల్లాలోని చేగుంట మండలం పోలంపల్లి గ్రామానికి చెందిన దళిత మహిళ కొండి లక్ష్మీ మృతికి కారణ మైన గ్రామ పంచాయతీ కార్యదర్శి స్రవంతి ని వెంటనే అరెస్టు చేసి, విధుల్లో నుంచి తొలగించి, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీని అమలు చేయాలని కఠినంగా శిక్షించాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకులు మాసాయి పేట యాదగిరి మాదిగ, నేషనల్ కన్స్యూమర్ ఫోరం జిల్లా చైర్మన్ బాలసాయి హరిప్రసాద్ లు విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన కొండి లక్ష్మి ఇంటి ముందు చెత్త ఉందని పంచాయతీ కార్యదర్శి స్రవంతి లక్ష్మిని అకారణంగా బూతు మాటలు తిడుతూ, కులం పేరుతో దూషించడంతో పాటు మాదిగ, మాల జాతి వాళ్లు ఇంతే అని, మీ బ్రతుకులు, క్యారెక్టర్ లు ఇంతే అని తీవ్రమైన పదాలతో బూతులు తిడుతూ దళిత జాతులను విమర్శించడం సరికాదన్నారు. పంచాయతీ కార్యదర్శి స్రవంతి అగ్రకుల దురాహంకారంతో దళిత మహిళ అయిన కొండి లక్ష్మిని తీవ్ర పదజాలంతో బూతులు తిట్టడంతో పాటు భౌతి కంగా దాడి చేసి ఒక చేయి విరగడానికి కారణ మైందన్నారు. అంతటితో ఆగ కుండా కొండి లక్ష్మీపై చేగుంట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో భయభ్రాంతులకు గురైన కొండి లక్ష్మి మనోవేదనతో మానసికంగా కృంగిపోయి ఆవేదనతో ఆందోళన చెంది పొలంపల్లి గ్రామంలో ఉన్న పెద్ద చెరువులో పడి ఆత్మహత్యకు పాల్పడింది. కొండి లక్ష్మి మరణానికి పూర్తి బాధ్యత పంచాయతీ కార్యదర్శి స్రవంతిదే కాబట్టి పంచాయతీ కార్యదర్శి విధుల నుంచి తొలగించి, తక్షణమే అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించాలని డిమాండ్ చేస్తున్నాము. ఒకవేళ పంచాయతీ కార్యదర్శి స్రవంతిని అరెస్టు చేయని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అంబేద్కర్ సంఘం మాసాయిపేట అధ్యక్షులు చిన్న రామ్ లక్ష్మణ్, వికలాంగుల సంఘం నాయకులు ఏర్వ బాబా డిమాండ్ చేశారు.

# రైతుల నుండి బలవంతంగా భూములు తీసుకోవద్దు



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 14 (సిరి న్యూస్) :** ట్రిబుల్ ఆర్ రోడ్డు కోసం రైతుల నుండి బలవంతంగా భూములు తీసుకోవద్దని రియల్ ఎస్టేట్ వెంచర్లను, భూస్వాముల భూములను వదిలేసి పేద రైతుల భూముల నుండి ట్రిబుల్ ఆర్ రోడ్డు వేస్తారా.. అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మాణిక్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.. ఆదివారం నాడు కొండాపూర్ మండల పరిధిలో గల మాచ్చెపల్లి గోటిలగుట్ట తాండ, రాంపూర్ తాండ మారేపల్లి గ్రామాల రైతులతో కలిసి సిపిఎం నాయకులు పర్యటన చేశారు.. రైతులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అతిమేల మాణిక్ మాట్లాడుతూ ట్రిబుల్ ఆర్ రోడ్డు కోసం గ్రామాలలో ఏ సర్వే నంబర్లో భూములు తీసుకుంటామని ప్రభుత్వం నోటీసు వేయడంతో కొండాపూర్ మండలంలోని గిర్మాపూర్, అలియాబాద్, మారేపల్లి, మాచేపల్లి,గంగారం, శివన్న గూడెం, రాంపూర్ తాండ, గోటీలగుట్ట తాండ, రాంపూర్ తాండ గ్రామాల రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని అన్నారు. ఇప్పటికే ట్రిబుల్ ఆర్ రోడ్డు కోసం నాలుగు సార్లు మ్యాప్ మార్పు చేశారని అన్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్లు భూస్వాముల భూములు కాపాడి వారి ప్రయోజనాలు రక్షించడానికే ప్రభుత్వం సిద్ధపడుతుందని అన్నారు.. సన్నా చిన్న కార పేద రైతుల వ్యవసాయ భూముల నుండి ట్రిబుల్ ఆర్ రోడ్డు వెయ్యడం దారుణమని అన్నారు. రైతులు తాత ముత్తాతల నుండి సాగు చేసుకుని జీవనం సాగిస్తున్నారని, ఉన్న కాస్త భూములను ట్రిబుల్ ఆర్ రోడ్డు కోసం తీసుకుంటే రైతులు ఏ విధంగా బతుకుతారని అన్నారు. దేశానికి అన్నం పెట్టే రైతన్న అంటూ చెబుతున్న ప్రభుత్వాలు ఆ రైతన్న జీవనం సాగిచ్చేటటువంటి భూమిని ఈరోజు ప్రభుత్వాలు రింగురోడ్డ పేరు మీద బడా కంపెనీల పేరు మీద భూములను లాక్కోడం రైతులను రోడ్డుపైన పడేసే పరిస్థితి తీసుకొస్తున్నారని అన్నారు.. ఆర్ఆర్ఆర్ లో పట్టా భూములు కోల్పోవడంతో రైతులు రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతుల నుండి బలవంతంగా భూసేకరణ చేయొద్దని, ట్రిబుల్ ఆర్ కోసం వేసిన నోటిఫికేషన్ లో పేద రైతులు దళిత గిరిజన బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. దీనిని వెంటనే ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో రైతులందరినీయం చేసి పెద్ద ఎత్తున పోరాడుతామని హెచ్చరించారు.

**భూములు వాదులం ప్రాణాలైనా ఇస్తాం రైతుల ఆవేదన..**

మా తాతలు ముత్తాతల నుండి ఈ భూములనే నమ్ముకుని బతుకుతున్నాం ఈ భూములు పోతే మాకు బతికే లేదు. మా భూములను వాదులం అందుకు మా ప్రాణాలు అయినా ఇస్తాం అని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు బాబురావు, ప్రవీణ్, కిషన్, వెంకన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అర్జున్, రైతులు అశోక్, పాండు, కేశవ్, బీన్ సింగ్, అంబర్ సింగ్, గణేష్, రాజు, విక్టర్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలి



**చేగుంట సెప్టెంబర్ 14 (సిరి న్యూస్) :**చేగుంట మండల సీనియర్ జర్నలిస్టు, మాజీ సొసైటీ చైర్మన్, సొసైటీ సీనియర్ సభ్యులు అయిత రఘురాములు మరోసారి నూతనంగా రాష్ట్ర ప్రభుత్వము,చేగుంట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము చైర్మన్గా నియామకము చేసిన సందర్భంగా, సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ మెంబర్, పూర్వ మెదక్ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్,మెదక్ జిల్లా టీఎన్జీవో మాజీ అధ్యక్షులు మేడిశెట్టి శ్యామ్ రావు చేగుంట సొసైటీ చైర్మన్ గా నియామకమైన రఘురాములు ని శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉద్దేశించి మేడిశెట్టి శ్యామ్ రావు మాట్లాడుతూ, చైర్మన్ గా రెండవసారి నియామకమైన అయిత రఘురాములు సామాజిక బాధ్యతలు పెరిగిన సందర్భంలో, రైతులకు, ప్రజలకు మరింత సేవ చేయాలని, సంఘాన్ని అభివృద్ధి చేసి లాభాల బాటలో నడిపి ముఖ్యంగా రైతు సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కారమయ్యే దిశగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాజా గౌడ్, జనార్దన్ గౌడ్,వంజరి శ్రీనివాస్ ,సుధాకర్, దివాకర్, రామలింగం ఇతరులు పాల్గొన్నారు.

## ఆందోల్ చెరువు బ్యాక్ వాటర్ కు శాశ్వత పరిష్కారం

**అందోల్ సెప్టెంబర్ 14 (సిరి న్యూస్) :** పెద్దచెరువు నుండి అన్నాసాగర్ చెరువుకు బ్యాక్ వాటర్ రావడంతో జోగిపేట మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో రాజరాజేశ్వర ఆలయము నుండి మేలకుంట వరకు గల రోడ్డుపై నీరు నిలవడంతో అక్కడి శివారు లోని పొలాలకు వెళ్ళే రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఈ విషయం తెలుసుకున్న మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజ్, (నాని) అక్కడికి రైతులతో వెళ్ళి ఆ ప్రదేశాన్ని సందర్శించారు. ఈ సమస్య పరిష్కరించాలని రెవిన్యూ,మున్సిపల్,ఇరిగేషన్ అధికారులతో అప్పటికప్పుడు ఫోన్లో మాట్లాడగా వారు వెంటనే స్పందించి ఆ ప్రాంతానికి వచ్చి పరిశీలించి సమస్యకు శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భముగా మాజీ కౌన్సిలర్ కోరబోయిన నాగరాజ్ నానికి అధికారులు హామీ ఇవ్వడంతో సంతోషం వ్యక్తం చేశారు. నాని వెంబడి ఆ ప్రాంత శివారు రైతులు కాల్వ నారాయణ రెడ్డి,ఆకుల రాములు,ఆకుల నాగయ్య ,మాల రవి తదితరులు ఉన్నారు.



## వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవ సభ



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 14 (సిరి న్యూస్) :** భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి నుండి విముక్తి కోసం పోరాడింది ఎర్రజెండాదే.. అని, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను మతోన్మాద శక్తులు వక్రీకరిస్తున్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అతిమేల మానిక్ అన్నారు.. కొండాపూర్ మండలం గంగారం గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వార్షికోత్సవం సభ జరిగింది.. ఈ సభకు ముఖ్యఅతిథిగా అతిమేల మానిక్ హాజరై మాట్లాడుతూ నాడు దేశముకులకు జమీందారులకు నిజం నిరంకుశ రాచరిక వ్యవస్థ వ్యతిరేకంగా దోపిడికి గురవుతున్న పేద ప్రజలను ఐక్యం చేసి కమ్యూనిస్టు పార్టీ పోరాడిందని అన్నారు. మట్టి మనుషులను తట్టి లేపి బాంచన్ దొర అన్న వాళ్లతో దొరలను ఉరికించిన చరిత్ర ఎర్రజెండా పోరాటానికి ఉందని అన్నారు.. పదిలక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర ఎర్రజెండాకు ఉందని అన్నారు. ఈ పోరాటంలో 4,000 మంది ప్రాణాలు అర్పించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీకి దక్కిందని అన్నారు. ఈ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులు తప్ప మరో కాదని అన్నారు.. ఏ మాత్రం సంబంధం లేని మతోన్మాద శక్తులు ఆ పోరాటానికి మేము వారసులోమని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఆశయాన్ని కొనసాగించడంలో పాలకవర్గాలు పూర్తిగా విఫలమయ్యాయని అన్నారు. ప్రస్తుతం దేశ సంపాదన కొల్లగొట్టి బడా బాబులకు కట్టబెడుతున్నారని అన్నారు. కంపెనీలు ట్రిబుల్ ఆర్ రింగ్ రోడ్డు అభివృద్ధి పేరుతో పేదల భూములు ప్రభుత్వ భూములు కారు చౌక కట్టబెడుతున్నారని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో నేటి ప్రజావ్యతిరేక విధానాలపై సమశీల పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు ఎర్రజెండా ఆధ్వర్యంలో భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ వార్షికోత్సవ సభలో కొండాపూర్ మండల కార్యదర్శి కె రాజయ్య, మండల కమిటీ సభ్యులు బాబురావు, ప్రవీణ్, నాయకులు అనిల్, సద్దాం, రామ్ చరణ్, ఆంజనేయులు, కృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి అర్జున్, తదితరులు పాల్గొన్నారు.

# తారా ప్రభుత్వ కళాశాలలో డిగ్రీ స్పాట్ అడ్మిషన్లు



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 14 (సిరి న్యూస్) :** తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో దోస్తు ద్వారా డిగ్రీ ప్రవేశాలకు సంబంధించి మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు ఈనెల 15 మరియు 16 తేదీలలో నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ప్రవీణ తెలిపినారు. ఉన్నత విద్యాశాఖ ఆదేశాల మేరకు దోస్తు ద్వారా తార ప్రభుత్వ కళాశాలలో వివిధ విభాగాలలో మిగిలిన సీట్లు అనగా బి.ఏ. (తెలుగు మీడియం); బి.ఏ. (పబ్లిక్ పాలసీ); బి.బి.ఏ (రిటైలింగ్) బి. సి.ఏ.; బీ.కాం.( బీ.ఎఫ్. ఎస్.ఐ); బీ.కాం. (కంప్యూటర్ అప్లికేషన్స్); బీ.కాం. (హెచ్ .ఆర్); బి.ఎస్.సి (లైఫ్ సైన్సెస్), బి.ఎస్సి. (ఫిజికల్ సైన్సెస్), బీ.ఎస్సీ.( ఫార్మా) కోర్సులలో మిగిలిన సీట్లకు ఈనెల 15 మరియు 16 తేదీలలో అనగా సోమ మరియు మంగళవారాలలో అడ్మిషన్లు నిర్వహించడం జరుగుతుందని తెలిపినారు. దోస్తు ద్వారా నిర్వహించబడే ఈ స్పాట్ అడ్మిషన్లలో సీట్లు పొందిన వారికి ప్రభుత్వం యొక్క ఫీజు రియంబర్స్మెంట్ గాని, స్కాలర్షిప్ గాని వర్తించదని విద్యార్థులు దీనిని గమనించి ఆయా కోర్సులలో ప్రవేశం పొందాలని, ఆయా కోర్సులకు సంబంధించిన మొత్తము ఫీజులను విద్యార్థులే భరించవలసి ఉంటుందని తెలిపినారు. అడ్మిషన్ సమయములో విద్యార్థులు ఒరిజినల్ టి.సి. తో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు ఒక సెట్ జిరాక్స్ కాపీలు రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలను తీసుకొని రావలసి ఉంటుందని తెలిపినారు. దోస్తు ద్వారా అడ్మిషన్లకు ఇదే చివరి అవకాశమని ఇప్పటివరకు ఏ కళాశాలలో అడ్మిషన్ పొందని విద్యార్థులు ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవాలని తెలిపినారు. ఏవైనా సందేహాలు ఉంటే 94410690 20 నెంబర్ను సంప్రదించాలని కోరినారు.

# మట్టి మనుషులను పోరాట యోధులుగా మార్చింది ఎర్ర జెండానే



- తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు ప్రకాష్ రావు

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 14 (సిరి న్యూస్) :** చరిత్రను బిజెపి నేతలు చెరిపేసినంత మాత్రాన చెరిగిపోదని తెలంగాణ సాయుధ పోరాటం నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి. ప్రకాష్ రావు అన్నారు. ఆదివారం సదాశివపేటలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను సిపిఐ జిల్లా కార్యదర్శి తాజోద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వి ప్రకాష్ రావు మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15 స్వాతంత్రం వచ్చిన హైదరాబాద్ సంస్థానం మాత్రం నిజాం పరిపాలనలో ఉందన్నారు. ఇక్కడి ప్రజలను దొరలు, దేశ్ ముఖ్ లు, జమీందా ర్ లు, జాగిర్దార్ లు అనేక రకాల ఇబ్బందులకు గురి చేశారన్నారు. నిజాం సంస్థానం భారతదేశంలో విలీనం కావాలని 1947సెప్టెంబర్ 11న తెలంగాణ సాయుధ పోరాటానికి సిపిఐ నేతలు రావి నారాయణరెడ్డి, మగ్దూం మొయియుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, చాకలి ఐల్లమ్మ, దొడ్డి కొమురయ్య, షోయిబుల్లా ఖాన్, రాజాబ్ అలీ లు పిలుపునిచ్చారని కమ్యూనిస్టులో పోరాటంతో 1948 సెప్టెంబర్ 17న హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారన్నారు. సిపిఐ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట చరిత్రను బిజెపి నేతలు వక్రీకరిస్తున్నారని ఆయన ఆరోపించారు. చరిత్ర కలిగిన సాయుధ పోరాటాన్ని బిజెపి వక్రీకరిస్తూ హిందూ ముస్లింల పోరాటంగా చిత్రీకరిస్తుందని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి రెహమాన్, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు షఫీ అహ్మద్, మండల కార్యదర్శి పాండు, పట్టణ కార్యదర్శి అనసూజా, మునిపల్లి మండల కార్యదర్శి గంగమ్మ, సిపిఐ నాయకులు బుజ్జమ్మ, ముస్తఫా, పూలమ్మ, శంకరప్ప, సాధిక్ అలీ, బిపాషా, సంజీవ్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువులో రాణించేలా తీర్చదిద్దాలి

- ఎస్సి బాలుర, బాలికల వసతి గృహాలలో తల్లిదండ్రుల సమావేశం



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 14 (సిరి న్యూస్) :** షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లాలోని అన్ని బాలుర, ఎస్సి వసతి గృహాలలో తల్లిదండ్రుల సమావేశం, మెడికల్ క్యాంప్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ప్రధానంగా వసతి గృహాల్లో అమల్లో ఉన్న మెనూ, విద్యార్థుల ప్రగతి, ఆరోగ్యం, పరిశుభ్రత, విద్యార్థులకు వసతిగృహం ద్వారా అందజేయబడుతున్న వస్తువులు గురించి తల్లిదండ్రులకు సవినయంగా వివరించడం జరిగింది. విద్యార్థుల తల్లిదండ్రులు సంతోషాన్ని వ్యక్తపరచి మా బిడ్డల భవిష్యత్తు మీ చేతిలో ఉంది. కావున మీరు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని చదువులో విద్యార్థులు రాణించే విధంగా తీర్చిదిద్దాలని తల్లిదండ్రులు సూచించడం జరిగింది. వసతి గృహ సంక్షేమ అధికారులు, ట్యూషన్ టీచర్లు పాల్గొనడం జరిగింది.

# 18న ప్రపంచ వెదురు దినోత్సవం విజయవంతం చేయాలి

- మేదరి మహేంద్ర సంఘం జిల్లా అధ్యక్షులు అంబాదాస్



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 14 (సిరి న్యూస్) :** ఈ నెల 18 న జరిగే ప్రపంచ వెదురు దినోత్సవన్ని జిల్లా లోని మేదరి మహేంద్ర సంఘం సభ్యులు, వెదురు కుల వృత్తి దారులు విజయ వంతం చెయాలనీ సంగారెడ్డి జిల్లా మేదరి మహేంద్ర సంఘం జిల్లా అధ్యక్షులు ఏ అంబాదాస్, ప్రధాన కార్యదర్శి శ్రీధర్ మహేంద్ర లు సంఘం సభ్యలకు, వృత్తి దారులకు కోరారు. కొండాపూర్ మండలం మల్కాపూర్ గ్రామం లో జరిగిన కార్యక్రమం లో పాల్గొన్న నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ వెదురు వృత్తి మీద అదర పడ్డ మేదరి మహేంద్ర సంఘం, వెదురు వృత్తి దారుల సమస్య ల పై జిల్లా ప్రజా ప్రతి నిధులు, జిల్లా అధికారుల దృష్టి తీసుకోని పోయి సమస్య ల పరిష్కారం కొరకు సంఘం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు ఆంజనేయులు, స్వామి కొండాపూర్ మండలం నాయకులు యాదయ్య, మహేష్, సాయి కృష్ణ పాండు తదితరులు పాల్గొన్నారు.

# మంజీర విజ్ఞాన కేంద్రం కృషి అభినందనీయం

- ఆమేదా హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం
- ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన సీఐ వినాయక రెడ్డి



**పటాన్ చెరు, సెప్టెంబర్ 14 (సిరి న్యూస్) :** సామాజిక సేవా కార్యక్రమాల్లో మంజీర విజ్ఞాన కేంద్రం కృషి అభినందనీయమని పటాన్ చెరు సర్కిల్ ఇన్ స్పెక్టర్ వినాయక రెడ్డి అన్నారు. ఆదివారం పటాన్ చెరు పట్టణంలోని శ్రామిక భవన్ లో మంజిర విజ్ఞాన కేంద్రం, సీఐటీయూ ఆధ్వర్యంలో ఆమేదా హాస్పిటల్స్ సౌజన్యంతో అమెరికన్ లేజర్ ఐ హాస్పిటల్స్ డాక్టర్ల బృందం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని పటాన్ చెరు సీఐ వినాయక రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ వినాయక రెడ్డి, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం జరిగిన సమావేశంలో సీఐ వినాయక రెడి మాట్లాడుతూ... ఇప్పుడున్న నేటి పరిస్థితుల్లో వైద్యం అతి ఖరీదైన విషయం అని అన్నారు. ఈ రోజుల్లో పేద, మధ్యతరగతి ప్రజలకు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుతో వారికి కొంత స్వాంతన చేకూర్చినట్లవు తుందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలలో మంజీర విజ్ఞాన కేంద్రం కృషి అభినందనీయమన్నారు. ఉచితంగా మెడికల్ క్యాంపులు నిర్వహించడానికి ముందుకు వచ్చిన ఆమేదా హాస్పిటల్స్, అమెరికన్ లేజర్ కంటి హాస్పిటల్ డాక్టర్ల బృందానికి అభినందనలు తెలియజేశారు. వైద్యం ఖరీదైన ఈ రోజుల్లో ప్రతిదీ లాభాలతో చూడకుండా ప్రజలకు సేవా దృక్పథంతో వైద్యం అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి ఉచిత మెడికల్ క్యాంపులను ప్రజలందరు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆమేదా హాస్పిటల్స్ డాక్టర్ రాజేంద్ర, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు కే.రాజయ్య, మంజీర విజ్ఞాన కేంద్రం ప్రతినిధులు అర్జున్, భాసిత్ లు మాట్లాడుతూ.. సామాజిక సేవా కార్యక్రమాల్లో తమ వంతుగా ముందుంటామన్నారు. గతంలో సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహించడంతో పాటు సామాజిక బాధ్యతలో భాగంగా మహిళలకు టైలరింగ్, కంప్యూటర్, స్పోకెన్ ఇంగ్లీష్ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలలో ఏంవికే, సీఐటీయూ ముందుంటుందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సుదర్శన్ రెడ్డి, మూర్తి, సురేష్, వెంకటేశ్, గిరి, నర్సింగరావు, డాక్టర్ బృందం, హాస్పిటల్స్ సిబ్బంది రాజేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.



సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్మిక విభాగ అధ్యక్షునిగా సుదర్శన్ గౌడ్ ను జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య నియమించినారు. అందుకు సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి నన్ను జిల్లా కార్మిక విభాగం అధ్యక్షులుగా నియమించినందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నాకు ఈ పదవి రావడానికి కృషి చేసిన రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు శ్రీ ప్రభు గౌడ్ కి, జిల్లా అధ్యక్షుడు పట్లోళ్ల మల్లికార్జున్ పాటిల్కి, హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. నేను ఈ పదవి కి పూర్తి న్యాయం చేస్తానని సంఘ క్షేమం కోసం శ్రేయస్సు కోసం నా పూర్తి కాలం కేటాయించగలనని తెలిపారు. **సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 14 (సిరి న్యూస్) :**



# పూర్తి పారదర్శకంగా విద్యా వాలంటీర్ల ఎంపిక

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- త్వరలో ఎంపికైన అభ్యర్థుల వివరాల ప్రకటన

**గుమ్మడిదల రూరల్, సెప్టెంబర్ 14 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండల పరిధిలోని వివిధ ప్రాథమిక పాఠశాలల్లో విద్య వాలంటీర్ల ఎంపిక ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహించినట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఆదివారం పటాన్చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో విద్యా వాలంటీర్ల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఎంపిక కమిటీ సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని 16 విద్యా వాలంటీర్ 16 ఆయా పోస్టుల కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులతో నేరుగా ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. విద్యా వాలంటరీ పోస్ట్ కోసం ప్రధానంగా ఇంటర్మీడియట్ అర్హతతో పాటు ప్రీ ప్రైమరీ టీచర్ శిక్షణ పూర్తిచేసుకున్న అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని వీటితోపాటు ఒంటరి మహిళ అభ్యర్థులకు అదరపు మార్కులు కేటాయించడం జరుగుతుందని ఆయమ్మ పోస్టుల కోసం ఏడవ తరగతి ఉత్తీర్ణతతో కూడిన అభ్యర్థులను ఇంటర్వ్యూలకు ఆహ్వానించడం జరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే అధ్యక్షతన మండలాల విద్యాశాఖ అధికారులు తహసిల్దార్ మున్సిపల్ కమిషనర్ తో కూడిన ఎంపిక బృందం ఆధ్వర్యంలో ప్రక్రియ నిర్వహించినట్లు తెలిపారు. ఎటువంటి సిఫార్సులను అనుమతించకుండా కేవలం మెరిట్ ప్రతిపాదికన అభ్యర్థులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. కమిటీ ఆధ్వర్యంలో తయారుచేసిన తుది జాబితాను జిల్లా కలెక్టర్ కు పంపడం జరుగుతుందని అతి త్వరలో ఎంపికైన అభ్యర్థుల వివరాలను మండల విద్యాశాఖ అధికారుల కార్యాలయంలో ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల్ తహసిల్దార్ పరమేశం విద్యాశాఖ అధికారి రాంబాబు మున్సిపల్ కమిషనర్ దశరథ్ తదితరులు పాల్గొన్నారు





# మాజీ ఎమ్మెల్యే పోరాటానికి ఆకర్షితులై బీఆర్ఎస్ లో 50 మంది చేరిక

**నారాయణఖేడ్ సెప్టెంబర్ 14 (సిరి న్యూస్) :** నియోజకవర్గ పరిధి లోని సిర్గాపూర్ మండలం కడ్పల్ గ్రామ తాజా మాజీ సర్పంచ్ వారి అనుచరులు తదితర పార్టీ నాయకులు కార్యకర్తలు సుమారు 50 మంది నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు యం,భూపాల్ రెడ్డి. ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరిచి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంపై ఎప్పటి కప్పుడు తప్పులను ఎండగడుతు ముందుకు సాగుతున్న ఖేడ్, మాజీ ఎమ్మెల్యే చేస్తున్న పోరాటానికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరారన్నారు. పార్టీలో చేరిన వారికి మాజీ ఎమ్మెల్యే యం,భూపాల్ రెడ్డి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారిలో తాజా మాజీ సర్పంచ్ సంజీవరెడ్డి, పిఎసిఎస్, చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, రిటైర్డ్ ఆర్ ఐ నారాయణ, వారితోపాటు వారి అనుచరులు 50 మంది గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రావు పాటిల్,మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు బషీర్, మాజీ సర్పంచ్లు సాయ గౌడ్, భూమ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేష్, నాయకులు హనుమంత్ రెడ్డి, సంగమేశ్వర్,అమన్ సాబ్,రాజామల్లు,మోహన్ రెడ్డి,నాగభూషణం,నాగరాజు, సత్యనారాయణ గౌడ్,కృష్ణ రెడ్డి, మోహన్,అంజా గౌడ్,రాములు, ప్రశాంత్ సాగర్, మహేంద్ రెడ్డి, గురునాథ్ తదితరులు పాల్గొన్నారు.



# సిద్దిపేట అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లాలి

## వివిధ రాష్ట్రాలకు అభివృద్ధి పాఠాలు నేర్పుకొని.. ప్రగతి కి ప్రయోగ శాల గా నిలిచింది సిద్దిపేట..



- నాడు విజయ గాధల అభివృద్ది పేట గా సిద్దిపేట..
- నేడు అర్ధంతరాంగ అభివృద్ధి ఆగిన సిద్దిపేట...
- పదవులు ఉండొచ్చు పోవచ్చు... సిద్దిపేట ప్రజలకు నిత్యం జవాబుదారులం..
- నేడు సిద్దిపేట అభివృద్ధి పై జరుగుతున్న అక్కసు ఆందోళన గురి చేస్తుంది..
- జర్నలిస్ట్ లుగా నాడు విజయ సిద్దిపేట వ్రాసిన మీరు... నేడు అభివృద్ధి వెనుక పాటు పై ఆలోచించాలి..
- జర్నలిస్ట్ లకు అన్ని సమయాల్లో అండగా ఉన్నాం..
- కరోనా సమయంలో నేను హెల్త్ మినిస్టర్ గా ఉండి అనేకమంది జర్నలిస్టులను కాపాడుకున్నాం...
- సిద్దిపేట నియోజకవర్గ జర్నలిస్ట్ ల ఆత్మీయ సమావేశంలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు..



**సిద్దిపేట, సిరి న్యూస్ :** సిద్దిపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరిగిన జర్నలిస్ట్ ల ఆత్మీయ సమావేశం లో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు.. జర్నలిస్టు లకు కరోనా సమయంలో చాలా ఇబ్బందులు పడ్డారని, జర్నలిస్టులు బయటకు కనబడేంత లోపట ఉండదని వారికి చాలా కష్టాలు ఉంటాయని చెప్పారు..ఉమ్మడి మెదక్ జిల్లాలో జర్నలిస్టు లకు అన్ని విధాల సహాయం చేసామని, కరోనా సమయంలో నేను ఆరోగ్య శాఖ మంత్రి గా ఉండి అనేకమంది జర్నలిస్టులను కాపాడుకు న్నామని గుర్తు చేశారు.. బి.ఆర్.ఎస్ అదికారంలో ఉన్నప్పుడు మన సిద్దిపేట కు చాలా రాష్టంల నుండి సిద్దిపేటను చూడడానికి వచ్చారని.. సిద్దిపేట దేశానికి ఆదర్శం గా నిలుపుకున్నామని చెప్పారు.. సిద్దిపేట ఎన్నో రాష్ట్రాల వారు ఇక్కడి వచ్చి చూసి నేర్చుకొని వెళ్లారు.. సిద్దిపేట అభివృద్ధి పాఠం..ప్రగతి కి ప్రయోగ శాల అని మేచ్చుకున్నా రన్నారు..భారతదేశంలో ని చాలా మంది ఇతర దేశాల వారు మన ఇబ్రహింపూర్ కు వచ్చి చూసారన్నారు..భారతదేశంలో ఉండే బ్రటిష్ అంబాసిడర్ వచ్చి చెత్త కాంపోస్ట్ తయారి విధానాన్ని చూశారని ఎంతో మంది సిద్దిపేట భేష్...!! అన్నారు.. అయిల్ ఫామ్ తోటలు అంటే తెలియని వారికి అ పంటను పరిచయం చేసి అత్యదికంగా దిగుబడి వచ్చేలా చేసామని.. కానీ నాడు విజయ గాధల సిద్దిపేట ను మీరు ఎంతో అద్భుతం గా వ్రాసారు అలాంటి సిద్దిపేట నేడి అభివృద్ధి పనులు ఆగిపోయి వెక్కినరించే విధంగా మారిందని అభివృద్ధి ని అర్ధంతరంగా ఆగిన సిద్దిపేట గా అయిందని ఆవేదన వ్యక్తం చేసారు.. మన ఈరోజు చూస్తే అభివృద్ధి మొత్తం ఆగిపోయింది.. సిద్దిపేట కు మంజూరు అయిన వెటర్నరీ కళాశాల ను కొడంగల్ కు తరలించుక పోయాడు.. సిద్దిపేట ప్రజల ఆరోగ్యం కొరకు నిర్మించిన వెయ్యి పడకల ఆసుపత్రి పనులు అర్ధాంతరంగా అపారన్నారు.. చిన్నకోడూర్ ఫోర్ లైన్ రోడ్ మద్యలోనే అగిపోయినాయి. రెండు సంవత్సరాల లో అవుటర్ రింగ్ రోడ్డులో ఉండే గుంతలను కూడా పూడ్చలేదన్నారు.. శిల్పా రామం శిలా పలకానికే పరిమితం అయిందన్నారు.. అ రోజు విజయాలను వార్తలుగా రాశారు ఇప్పుడు సిద్దిపేట అభివృద్ది కష్టాల పై కూడా సిద్దిపేట జర్నలిస్ట్ లుగా బాధ్యత గా అలోచించండి.. రెండు సంవత్సరాల లో ఒక్క రూపాయి కూడా రాలేదు.. ఒక్క పని కూడా జరగలేదన్నారు. పాతవి ఆపారు.. కొత్త పనులు ఒక్కటి తేలేదని చెప్పారు.. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ గారు, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, సిద్దిపేట నియోజకవర్గ జర్నలిస్ట్ లు పాల్గొన్నారు...

## బాధిత కుటుంబాలకు అండగా ఉంటా
## పలువురికి మాజీ మంత్రి హరీశ్ రావు పరామర్శ

**సిద్దిపేట, సిరి న్యూస్ :** చిన్నకోడూరు మండలం అల్లీపూర్ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ బోయగూడ శ్రీనివాస్ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు తెలియజేశారు. అదేవిదంగా గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ లక్ష్మణ్ భార్య ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. కాసారం పల్లి గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు మల్లారెడ్డి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.అదేవిదంగా గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు విఠల్ రెడ్డి మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మైలారం గ్రామానికి చెందిన రిటైర్డ్ ఆర్ టిసి ఉద్యోగి కుంటయ్య తల్లి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు రాజు నాన్నమ్మ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిదంగా గ్రామానికి చెందిన కిసరి సత్తవ్వ ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.



